
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శనివారం 07-03-2026 సంపుటి :02 సంచిక : 153 పేజీలు :04 వెల : 3.00


## వీహెచ్‌తో భేటీ అయిన వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావుతో కాంగ్రెస్ రాజ్యసభ్య ఎంపీ అభ్యర్థి వేం నరేందర్‌రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ నుంచి రాజ్యసభ స్థానం కోసం వీహెచ్ తీవ్రంగా ప్రయత్నించగా కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం చివరికి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో వీహెచ్ ఇంటికి ఆయన వెళ్లారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డిని వీహెచ్ శాలువాతో సత్కరించారు. అనంతరం వారిద్దరూ దాదాపు 2 గంటలపాటు ఏకాంతంగా చర్చలు జరిపారు. తనకు ఎంపీ సీటు ఇవ్వకపోవడంపై వీహెచ్ అలకబూనినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని వేం నరేందర్‌రెడ్డి బుజ్జగించినట్లు సమాచారం.




హైదరాబాద్, మార్చి 06: చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు.

2 లో



## ఫైటర్ జెట్ ప్రమాదంలో మృతి

న్యూఢిల్లీ, మార్చి 6: అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ ఫైటర్ జెట్ కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు.

2 లో

## అంతులేని అమెరికా అమానుషాలు



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అగ్ర నాయకులను హతమార్చాయి. చిన్నారులపై బాంబులు వేయడంతో సహా ఇరాన్ ప్రజలను పలు విధాల భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేసిందేనని ఈ భయానక అమానుషాలను చూస్తే అనిపిస్తోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థుల శిబిరాల పైన బాంబులు వేసి, మూకుమ్మడి హత్యలు చేయడం ఇజ్రాయెల్‌కు పరిపాటి. ఇరాన్‌లోనూ అటువంటి ఘోరాలు చేస్తున్నా ఇరానియన్లు తమను విమోచన ప్రదాతలుగా ఆహ్వానిస్తారని అమెరికాఇజ్రాయెల్ ద్వయం విశ్వసిస్తోంది.

2 లో

# అంతులేని అమెరికా అమానుషాలు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తున్నాయి. ఇరాన్ అగ్ర నాయకులను హతమార్చాయి. చిన్నారులపై బాంబులు వేయడంతో సహా ఇరాన్ ప్రజలను పలు విధాల భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇదంతా ఉద్దేశపూర్వకంగా చేసిందేనని ఈ భయానక అమానుషాలను చూస్తే అనిపిస్తోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థుల శిబిరాల పైన బాంబులు వేసి, మూకుమ్మడి హత్యలు చేయడం ఇజ్రాయెల్‌కు పరిపాటి. ఇరాన్‌లోనూ అటువంటి ఘోరాలు చేస్తున్నా ఇరానియన్లు తమను విమోచన ప్రదాతలుగా ఆహ్వానిస్తారని అమెరికాఇజ్రాయెల్ ద్వయం విశ్వసిస్తోంది.

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 సంవత్సరాల్లో, అనేక దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా ప్రయత్నించింది. ఈ క్రమంలో సంభవించిన ఏ ఒక్క యుద్ధంలో కూడా అమెరికా గెలవలేదు. ఊహకందనంత మారణహోమం తర్వాత కూడా అమెరికా తోక ముడుచుకుని పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వియత్నాం, అఫ్ఘానిస్థాన్‌లో అమెరికాకు ఎదురైన పరాజయాలే అందుకు ఉదాహరణలు. నిన్నగాక మొన్న వెనెజువెలా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకువెళ్లారు. ఆ చర్య అమెరికా దురహంకారానికి ప్రతీక. సద్దాం హుస్సేన్‌ను భయంకరంగా ఉరితీశారు. లిబియా అధినేత గడాఫీని నడిరోడ్డు మీద హతమార్చారు. ఒసామాబిన్ లాడెన్‌ను అమెరికా సైనికులు కాల్చి చంపారు. ప్రపంచ ప్రజలు ఈ ఘటనలను టెలివిజన్‌లో చూశారు. తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన ప్రతి ఒక్కరినీ నిర్దాక్షిణ్యంగా అంతమొందిస్తామని ఆ చర్యల ద్వారా ప్రపంచ దేశాలను అమెరికా హెచ్చరించింది.

తొలుత తమకు నమ్మకస్తుడైన మిత్రుడిగా ఉండి, ఆ తరువాత తమ ప్రయోజనాలను దెబ్బతీసినందుకు ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ మెడ విరగ్గొట్టారు. అమెరికా సమకూర్చిన ఆయుధాలను కుర్దులకు వ్యతిరేకంగా సద్దాం ప్రయోగించాడు. వారిని ఊచకోత కోశాడు. ఆ హత్యాకాండను ఆపేందుకు అమెరికా ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పైగా అమెరికా విషవాయువులను తయారుచేసే యంత్రాంగాలనూ సమకూర్చింది. కుర్దులకు వ్యతిరేకంగా జరిగిన అమానుష హత్యాకాండకు సద్దాం మాత్రమే బాధ్యుడు కాడు. అతడిని ప్రోత్సహించిన అమెరికా అధ్యక్షులు రీగన్, బుష్ (సీనియర్) కూడా బాధ్యులే.

లిండన్ జాన్సన్, జనరల్ వెస్ట్‌మోర్‌ల్యాండ్, రాబర్ట్ మెక్‌నమారా, రిచర్డ్ నిక్సన్‌లు వియత్నాంలో జరిగిన దారుణాలకు పరోక్షంగా ప్రత్యక్షంగా కారకులే. మరి ఆ పెద్దమనుషులను ఎందుకు ఉరితీయలేదు? కనీసం వీళ్లెవ్వరి మీద కేసులు కూడా నమోదు కాలేదు కదా. పాట్రిస్ లుముం, సాల్వెడార్ అలెండే (చిలీ), చేగువేరా (క్యూబా) మొదలైన నాయకుల హత్యలు; ఇండోనేసియాలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, లక్షలాది కార్యకర్తలు, మద్దతుదారుల హత్యలు; వియత్నాం, కంబోడియా, లావోస్ ప్రజల దారుణ హత్యలు సీఐఏ పర్యవేక్షణలోనే జరిగాయి. తాలిబాన్‌కు మద్దతు ఇచ్చినందుకు, అల్‌ఖైదాను సృష్టించినందుకు బాధ్యులైన అమెరికా అధ్యక్షులను ఉరితీశారా? అఫ్ఘానిస్థాన్ మొత్తాన్ని నాశనం చేసి మరీ నిష్క్రమించారు కదా.సరే, పాలస్తీనియన్ల రక్తం తమ చేతులకు అంటని అమెరికా అధ్యక్షుడు ఒక్కరైనా ఉన్నారా? ఎంత మంది నియంతలను అమెరికా తన అక్కున చేర్చుకోలేదు? మార్కోస్ (ఫిలిప్పీన్స్), సమోజా (నికరాగ్వా), బాటిస్టా (క్యూబా), సుహార్తో (ఇండోనేషియా) మహా నరహంతకులు. వీరందరినీ వాషింగ్టన్ ప్రభువులు సమాదరించారు. సీఐఏ పర్యవేక్షణలో వారికి రక్షణ కల్పించారు. లక్షలాది ప్రజల హత్యలకు బాధ్యులైన ఈ నరహంతకులే అమెరికాకు స్నేహితులు! బాగ్దాద్‌లో అమలుపరిచిన న్యాయసూత్రాలను అమెరికా అధ్యక్షులకూ వర్తింపజేస్తే వారిలో ప్రతి ఒక్కరూ ఉరిశిక్షకు అర్హులే.చిలీ అధ్యక్షుడు పినోచెట్ కనీసం 30 వేల మంది మేధావులను హతమార్చాడు. ప్రెసిడెంట్ జార్జ్ బుష్ (సీనియర్), జేమ్స్ బేకర్ సీఐఏ హెడ్ ఆఫీస్ నుంచి చిలీలో జరిగిన మారణహోమాన్ని నేరుగా పర్యవేక్షించారు. బాగ్దాద్ సూత్రం ప్రకారం పినోచెట్, అతని జనరల్స్‌ను కనీసం 200 సార్లు ఉరితీయాల్సింది. అదే విధంగా 1970 నుంచి 2000 వరకు అమెరికా అధ్యక్షులు, సీఐఏ అధికారులూ ఉరికంబం ఎక్కి ఉండాల్సింది. ఇది వినడానికి ఎంత భయంకరంగా ఉన్నా ఈ 'న్యాయ'సూత్రాన్నే ప్రపంచమంతటికీ అమెరికా వర్తింపజేసింది. అమెరికా నుంచి నిరంతర మద్దతును పొందిన ఏరియల్ షారోన్, లెబనాన్‌లోని షటిలా, సబ్రా క్యాంప్‌లలో పాలస్తీనా పౌరులను హత్య చేశారు. 70 ఏళ్లుగా పాలస్తీనా జనాభాపై క్రూరమైన దౌర్జన్యాలకు పాల్పడినందుకు ఇజ్రాయెల్, రక్షణ మంత్రులు లేదా సైనికులు ఎవరూ ఉరితీయబడలేదు.

# గత ఎన్నికల్లో మాటలు, మూటలతో గెలవలేదు




హైదరాబాద్, మార్చి 06: చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు.

# నాడు ఆపరేషన్ సిందూర్‌లో వీరోచిత పోరు-నేడు ఫైటర్ జెట్ ప్రమాదంలో మృతి



న్యూఢిల్లీ, మార్చి 6: అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ ూఖ-30 వీఖ× ఫైటర్ జెట్ కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు.పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు.అస్సాంలో ప్రమాదం జరగడానికి ఒక రోజు ముందు తన కొడుకుతో మాట్లాడినట్లు రవీంద్ర తెలిపారు. ఇంతలోనే ఇలా జరిగిందంటూ కన్నీరుమున్నీరయ్యారు. తన కొడుకు భారత వైమానిక దళంలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వేష్ ఎప్పుడు మాట్లాడినా యుద్ధ విమానాలను నడిపిన తన అనుభవాన్ని, ఐఏఎఫ్ జెట్‌ల వేగం గురించి ఎంతో ఆసక్తిగా చెబుతుండేవాడని.. తన సహోద్యోగులను ఎంతో గౌరవించేవాడని రవీంద్ర తెలిపారు. 'నా కొడుకు దేశ సేవలో తనను తాను త్యాగం చేసుకున్నాడు. పూర్వేష్ తన కలను నెరవేర్చుకున్నాడు. కానీ, తను కోరుకున్నంతగా దేశానికి సేవ చేయలేకపోయాడు. కేవలం 4 సంవత్సరాలు మాత్రమే పని చేశాడు. పది రోజుల క్రితం మా ఇంటికి వచ్చాడు. తిరిగి విధుల్లోకి చేరిన తరువాత ఇలా జరిగింది.' అంటూ రవీంద్ర విలపించారు.ప్రమాదం ఎలా జరిగింది..?ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్, స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ ూఖ-30 వీఖ×లో శిక్షణా మిషన్‌లో ఉన్నారు. జోర్హాట్ వైమానిక స్థావరం నుండి వీరి జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కనిపించకుండా పోయింది. సాయంత్రం 7:42 గంటలకు సుఖోయ్‌తో కమ్యూనికేషన్ కోల్పోయినట్లు తెలిపిన అధికారులు.. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్..పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా(ూమ)లో భాగమైన రెసిస్టెన్స్ ఫ్రంట్.. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడికి తెగపడిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిస్పందనగా భారతదేశం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారత భద్రతా దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేశాయి. ఈ దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తరువాత పాకిస్థాన్.. భారత్‌పై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులకు తెగబడగా.. భారత రక్షణ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయి. ప్రతిదాడులతో పాక్‌ను షేక్ చేశాయి. మే 10వ తేదీన ఇరు దేశాలూ కాల్పుల విరమణ ప్రకటించాయి. దాంతో ఆపరేషన్ సిందూర్ నిలిచిపోయింది.




# కొన్నిసార్లు పెద్ద ప్లేయర్లకు కష్టాలు తప్పవు

ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజు శాంసన్, బుమ్రా జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. కాగా అభిషేక్ శర్మ(9) మరోసారి నిరాశపరిచాడు. ఈ ముగ్గురిపై క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ మాట్లాడాడు.

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 ముగింపు దశకు చేరుకుంది. న్యూజిలాండ్, భారత జట్లు ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఇరుజట్లు తుదిపోరులో తలపడనున్నాయి. కాగా గురువారం ఇంగ్లండ్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. సంజు శాంసన్, బుమ్రా జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. కాగా అభిషేక్ శర్మ(9) మరోసారి నిరాశపరిచాడు. ఈ ముగ్గురిపై క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ మాట్లాడాడు.'బుమ్రా ప్రపంచంలోనే టాప్ బౌలర్ అని భావిస్తున్నా. అతడి గురించి ఎంత చెప్పినా సరిపోదు. తీవ్ర ఒత్తిడిలోనూ ఎలాంటి ప్రదర్శన ఇచ్చాడో మనం చూశాం. దేశంలోని ప్రతి క్రికెట్ అభిమాని ప్రేమ, గౌరవానికి అతడు అర్హుడు. ఇక సంజు శాంసన్.. ఓ బ్రిలియంట్ క్రికెటర్. కొన్నిసార్లు పెద్ద ప్లేయర్లకూ కష్టాలు తప్పవు. వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలి. ఆ పరిస్థితులను అనుభవించిన సంజు శాంసన్ తన ఫామ్‌ను అందుకున్నాడు. వెస్టిండీస్‌పై 97లి, ఇంగ్లండ్‌పై 89 పరుగులతో అద్భుతం చేశాడు.అభిషేక్ శర్మ ఇప్పుడు ఇలాంటి స్థితిలోనే ఉన్నాడు. అతడి స్ఫూర్తితో అభిషేక్ ఫైనల్ మ్యాచ్‌లో తప్పకుండా రాణిస్తాడని అనుకుంటున్నా. ఇది టీమ్ గేమ్. వ్యక్తిగత ప్రదర్శన కూడా ముఖ్యమే కానీ.. జట్టుగా విజయాలు సాధించడం అంతకంటే ముఖ్యం. ఇప్పుడు టీమిండియా ఇదే చేస్తోంది. ఫైనల్‌లోనూ గెలిచి విజేతగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా' అని కపిల్ దేవ్ వెల్లడించారు.











# మహానటి-ఎవరికి జోడీ

విక్టరీ వెంకటేష్ - అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ప్రతి సినిమా భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఎఫ్ 2, ఎఫ్ 3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకరవరప్రసాద్ గారు సినిమాలతో అలరించిన వెంకీ అనిల్ కాంబో ఐదోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యింది. వెంకీఅనిల్ 5 అనే పేరుతో ఈ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.ఇక ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తున్నారు. అనిల్ రావిపూడి.. పటాస్ లాంటి సినిమాతో కళ్యాణ్ రామ్ కి మంచి హిట్ ఇచ్చారు. అది అనిల్ మొదటి సినిమా కావడం విశేషం. ఇక మరోసారి తన మొదటి సినిమా హీరోతో కలిసి పనిచేయడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రంలో ఇద్దరు హీరోల కోసం అనిల్.. స్టార్ హీరోయిన్స్ ను వెతికే పనిలో పడ్డారట. తాజాగా ఒక హీరోయిన్ గా మహానటి కీర్తి సురేష్ ను ఎంపిక చేసినట్లు సమాచారం.అయితే కీర్తి.. ఎవరికి జోడీ అనేది మాత్రం సస్పెన్స్ గా మారింది. వెంకీ మామకా ..? కళ్యాణ్ రామ్ కా అనేది సెకండ్ హీరోయిన్ ని ఎంపిక చేశాకే తెలుస్తోంది. కొందరు మాత్రం వెంకీ సరసనే కీర్తి నటిస్తోంది అని అంటున్నారు. ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం కీర్తి సినిమాలు చేస్తున్నారు కానీ, విజయాలను అందుకోలేకపోతున్నారు. మరి అనిల్ రావిపూడి .. మహానటికి విజయాన్ని అందిస్తారేమో చూడాలి.

